# సర్వశిక్ష అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – I

**8 వ తరగతి** **సాంఘికశాస్త్రం - తెలుగు మీడియం** **సమయం : 2.30**

**విద్యార్థి పేరు :** **సెక్షన్ :** **రోల్ నెం. :**

**మార్కులు : 100 మార్కులు**

| విద్యా ప్రమాణాలు | విషయావగాహన | పాఠ్యాంశాన్నిచదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించడం | పట నైపుణ్యాలు | ప్రశంస, సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1-23 | 24 | 25,26 | 27 | 28,29 | 30 | 30 |
| కేటాయించిన మార్కులు | 40 | 10 | 15 | 10 | 15 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడ్ | | | | | | | |

**I. విషయావగాహన** **40 మార్కులు**

**ఎ) ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** **2x10=20 మార్కులు**

1. పొగ ధూళితో వాతావరణం మరింత కలుషితమైతే ఏమవుతుంది?
2. శీతాకాలంలో ఆంధ్రప్రదేశ్ లో మంచు కురవకపోవడానికి కారణం ఏమిటి?
3. జమీందారులు చిన్న కోటల్లాంటి ఇళ్ళలో ఉంటూ, సైన్యాన్ని ఎందుకు కలిగి ఉండేవాళ్ళు?
4. దేశ విభజనకు దారి తీసిన వివిధ ఘటనలు ఏవి?

**బి) క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** **2x5=10 మార్కులు**

5. మన రాష్ట్రంలో ఏ ఏ భాషల ద్వారా విద్యా బోధన జరుగుతోంది?
6. 1950 జనవరి 26న నైజాం పాలన అంతం అయ్యిందని ఎందుకు చెప్పవచ్చు?
7. ఖనిజాల ఉపయోగాలు ఏవి?
8. ప్రభుత్వం విధించిన భూమి శిస్తును గిరిజనులు కట్టలేక పోవడానికి కారణాలు ఏమిటి?

**సి) క్రింది అన్ని ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి** **5x1=5 మార్కులు**

9. అడవిని నిర్వచించండి.
10. కయాక్ అనగానేమి?
11. భారతదేశంలోని ఋతువులు ఎన్ని? అవి ఏవి?
12. సీడెడ్ జిల్లాల పేర్లు రాయండి.
13. జాతి వివక్షత అనగానేమి?

**డి) సరైన జవాబును గుర్తించండి** **10x½ =5 మార్కులు**

14. 1154 లో తమ రాజు కోసం మ్యాపులను తయారు చేసిన ప్రముఖ అరేబియా దేశస్థుడు ( )
ఎ) హెకేటియస్ బి) డామింగ్ హన్ యి తు సి) టాలమీ డి) అల్ ఇద్రిసి

15. భూగోళం పై శక్తికి ______________ మూల వనరు ( )
ఎ) సముద్రాలు బి) చంద్రుడు సి) సూర్యుడు డి) భూమి

16. సముద్ర మట్టం నుంచి ఢిల్లీ ________ మీటర్ల ఎత్తులో ఉంది. ( )
ఎ) 200 బి) 300 సి) 400 డి) 500

17. సంవత్సర కాలంలో సూర్యుని చుట్టూ భూమి తిరగటం ( )
ఎ) భ్రమణం బి) పరిభ్రమణం సి) అక్షము డి) ధృవాలు

18. భూమి, ఆకాశం కలిసినట్టు అనిపించే ప్రదేశాన్ని _______ అంటారు. ( )
ఎ) చంద్రుడు బి) క్షితిజం/ దిగ్మండలం సి) వాతావరణం డి) సూర్యుడు

19. పార్లమెంటు అటవీ హక్కుల చట్టాన్ని చేసిన సంవత్సరం ( )
a) 2004 b) 2005 c) 2006 d) 2007

20. వాష్ బేసిన్ వంటి సిరామిక్ వస్తువులు తయారు చేయడానికి _____ ముడి సరుకుగా ఉపయోగపడుతుంది. ( )
ఎ) ఆస్బెస్టాస్ బి) బెరైటిస్ సి) క్రోమ్ డి) ఫెల్డ్ స్పార్

21. శాశ్వత శిస్తు నిర్ణయ ఒప్పందంను లో ప్రవేశపెట్టినది (    )
ఎ) 1793    బి) 1794    సి) 1795    డి) 1796

22. వందేమాతర గీతాన్ని రచించినది (    )
ఎ) ఠాగూర్    బి) బంకించంద్ర చటర్జీ    సి) పింగళి వెంకయ్య    డి) గాంధీజీ

23. రాక్షస చట్టము (    )
ఎ) 1909 చట్టము    బి) 1935 చట్టము    సి) రౌలత్ చట్టం    డి) ఏదీకాదు

**II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం** **10 మార్కులు**

**24. క్రింది ప్రశ్నకు జవాబు రాయండి** **1x10=10 మార్కులు**

**"ఖనిజాలు సాధారణంగా భూమి లోపలి పొరల్లో ఉంటాయి. ఇవి ఏ ఒక్క వ్యక్తికో చెందవు. ఇవి దేశ ప్రజలందరికీ చెందుతాయి, వీటిని అందరి ప్రయోజనం కోసం ఉపయోగించాలి. అందుకే దేశంలోని యావత్తు ఖనిజ సంపదను ఆ దేశ ప్రభుత్వ ఆస్తిగా భావిస్తారు. దేశంలోని ప్రజలందరి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆ ఖనిజాలను వినియోగిస్తుంది.**
**"ఖనిజ వనరులు ఏ ఒక్కరికీ చెందినవి కావు. ఇవి అందరి సంపద." దీనిని ఏవిధంగా మీరు సమర్థిస్తారు?**

**III. సమాచార నైపుణ్యాలు** **15 మార్కులు**

**25. అడవుల గురించి మీకు తెలిసిన దాన్ని బట్టి మీరు నివసిస్తున్న ప్రదేశానికి దగ్గరలో ఉన్న అడవిని ఈ దిగువ అంశాలలో పట్టికను పూరించండి.** **5x2=10 మార్కులు**

| ప్రదేశం | సూర్యోదయం | సూర్యాస్తమయం |
|---|---|---|
| హైదరాబాదు, తెలంగాణ | 6 : 49 | 5 : 58 |
| ఆగ్రా, ఉత్తరప్రదేశ్ | 7 : 09 | 5 : 42 |
| మదురై, తమిళనాడు | 6 : 37 | 6 : 12 |
| నాగపూర్, మహారాష్ట్ర | 6 : 53 | 5 : 48 |
| విశాఖపట్టణం, ఆం.ప్ర. | 6 : 29 | 5 : 38 |
| కోహిమా, నాగాలాండ్ | 6 : 02 | 4 : 40 |

1. ఏ పట్టణంలో ముందుగా సూర్యోదయం అవుతుంది?
2. ఏ పట్టణంలో అన్నిటికంటే చివర సూర్యాస్తమయం అవుతుంది?
3. ఈ ఆరు పట్టణాలలో పగటి కాలం ఎంత?
4. ఉత్తరాన ఉన్న పట్టణాలలో పగటికాలం, దక్షిణాది పట్టణాల కన్న, ఎక్కువా? తక్కువా?
5. శీతాకాలంలో భారతదేశంలో దక్షిణాది కంటే ఉత్తరాన ఎందుకు చల్లగా ఉంటుంది?

**కింద ఇచ్చిన సహజ వస్తువులను పునరుద్ధరింపబడేవి, అంతరించిపోయేవిగా వర్గీకరించండి.**
**వెదురు, బొగ్గు, సముద్రపు నీరు, మట్టి, చీమలు, ఇసుక, ఇనప ఖనిజం, వజ్రాలు, చెట్లు, ముడి చమురు, గడ్డి, గాలి, పాలరాయి, చేపలు, బావినీళ్లు, సూర్యకాంతి. 5 మార్కులు**

| పునరుద్ధరింపబడే వనరు | అంతరించిపోయే వనరు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

**IV. సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన - ప్రశ్నించడం** **10 మార్కులు**

**27. ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి** **1x10=10 మార్కులు**

**అమెరికాలో యుద్ధంవల్ల భారతదేశంలో పత్తి ధరలు ఎందుకు పెరిగాయి?**

**(లేదా)**

**మన రాష్ట్రంలో అటవీ విస్తీర్ణ అభివృద్ధికై మీరు సూచించే సలహాలు ఏమిటి?**

**V. పటనైపుణ్యాలు** **15 మార్కులు**

28. 5x2=10 మార్కులు




1. చిత్తూరు జిల్లాలో ఏ రకమైన మృత్తికలు కలవు?
2. ఆంధ్ర ప్రదేశ్ లో ఎక్కువ ఏ మృత్తికలు కలవు?
3. నల్ల రేగడి మృత్తికలు ఏ ఏ జిల్లాలలో కలవు?
4. తీర ప్రాంత మృత్తికలు గల జిల్లాలేవి?
5. కొండ ప్రాంత మృత్తికలు గల జిల్లాలేవి?

**29. ఇచ్చిన ప్రపంచ పటంలో క్రింది వానిని గుర్తించండి** **5x1=5 మార్కులు**

1. ఇంగ్లాండ్ 2. ఆర్కిటిక్ 3. భారతదేశము 4. ఆఫ్రికా 5. హిందూ మహా సముద్రము



**VI. ప్రశంస, సున్నితత్వం** **10 మార్కులు**

**30. ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి** **1x10=10 మార్కులు**

సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతోంది. కానీ అక్షం వంగి లేదని ఊహించుకోండి. ఆంధ్ర ప్రదేశ్ లో కాలాల్లో మార్పులను అది ఏ రకంగా ప్రభావితం చేస్తుంది?

లేదా

తీవ్రవాదాన్ని అణచివేయడానికి పోలీసులకు అధికారాలు ఇవ్వటం సరైనదేనా?